# Question Paper Solution

## 2023

aglasem.com

# CLASS-X, TELUGU 007, MARKING SCHEME

| | | |
|---|---|---|
| | **సి.బి.యస్.ఇ 2022-23 ఆంధ్రప్రదేశ్ తెలుగు (007) సమాధాన పత్ర మూల్యాంకనమునకు  సామాన్య సూచనలు:-** | |
| **1.** | విద్యార్థి మొత్తం జవాబుల్నివ్యవహారిక భాషలోకాని, గ్రాంథికభాషలో కానీ వ్రాయవచ్చును. | |
| **2.** | అక్షరదోషాల్లో ఒక్కొక్కదానికి 1/8వంతున మార్కులు తగ్గించాలి.ఈతగ్గింపు ఆప్రశ్నకు కేటాయించిన మార్కుల్లో 1/2 వవంతుకు మించగూడదు. ఒకేదోషం పలుమార్లు ఆవృత్తిఅయినా దాన్ని ఒక దోషంగానే గుర్తించాలి. | |
| **3.** | ఒకే సమాధానం రెండుసార్లు రాసినా అడిగిన ప్రశ్నలకంటే ఎక్కువ సమాధానాలు రాసినా అన్నింటినీ మూల్యాంకనం చేసి ఎక్కువ మార్కులు వచ్చిన వానిని పరిగణించాలి. | |
| **4.** | ఈ సందర్భంలో పరిగణన లోనికి తీసుకోని సమాధానం దగ్గర అధికం అని సూచించవలెను<br>మొత్తం మార్కులను కూడినతర్వాత వచ్చే1/2 మార్కును తర్వాతి పూర్ణాంకంగా గుర్తించాలి. | |
| **5.** | మూల్యాంకనం విద్యార్థుల్ని ప్రోత్సహించే విధంగా సాగాలి.అయితే విద్యా ప్రమాణాలను కాపాడడం కూడా మూల్యాంక కర్తల విధి అనిగ్రహించవలెను. | |
| | భాగం- ఎ | 5x2=10 |
| **1.** | క్రింది గద్యాంశాలు  చదివి, ఒక దానికి  సరైన జవాబులు గుర్తించి వ్రాయాలి.<br>ప్రశ్నలు:- | |
| **i.** | ప్రబోధ చంద్రోదయము 'నకు వ్యాఖ్యానాన్ని రాసింది ఎవరు?<br>b) నాదెండ్ల గోపకవి | |
| **ii.** | విమర్శ ప్రక్రియ ఏ రూపంలో ఉంటుంది?<br>c) వచనం | |
| **iii.** | తెలుగులో ఆధునిక విమర్శనా పద్ధతుల్ని ప్రవేశ పెట్టిందెవరు?<br>d) కందుకూరి వీరేశలింగం | |
| **iv.** | ఆంగ్లభాషా ప్రభావంతో తెలుగులో వచ్చిన మొదటి విమర్శనా గ్రంథం ఏది?<br>c) కవిత్వతత్త్వ విచారం | |
| **v.** | క్రిటిసిజం అనే పదం ఏ భాషా పదం  నుండి ఏర్పడింది.<br>a) గ్రీకు | |
| | లేదా | |
| | ప్రశ్నలు: | |
| **i.** | అపౌరుషేయాలని వేటినంటారు?<br>a) వేదాలను | |

| | | |
|---|---|---|
| **ii.** | తెలుగు సాహిత్యంలో వెలువడిన మొట్టమొదటి పురాణమేది?<br>b) బసవ పురాణం | |
| **iii.** | ఈ బ్రహ్మాండం పుట్టుపూర్వోత్తరాలను తెలిపేది ఏది?<br>b) సర్గ | |
| **iv.** | త్రిపురనేని రామస్వామి రచించిన పురాణమేది?<br>d) సూత పురాణం | |
| **v.** | తెలుగులో అనువదించబడిన మొదటి మహాపురాణమేది?<br>c) మార్కండేయ పురాణం. | |
| | గమనిక:- రెండవ గద్యాంశములోని 3వ ప్రశ్నకు సమాధానంగా స్వర్గకు బదులు సర్గగాను,4వ ప్రశ్నకు సమాధానముగా నూత పురాణమునకు బదులుగా సూత పురాణము అని పరిగణించవలెను. వీటిని కేవలం అక్షర దోషాలుగానే పరిగణించవలెను. | |
| | | |
| **2.** | ప్రశ్న లోని ఏదైనా ఒక లేఖను వ్రాయవలెను<br>ప్రశ్న నంబరు<br>2. అని రాసి ఇచ్చిన వానిలో ఏ లేఖాంశమునకు జవాబు రాసినను సరియైనదిగా భావించవలెను. | **4** |
| | • లేఖకు పైభాగం కుడివైపున స్థలం, తేదీ రాసినచో 1/2 మార్కు<br>• లేఖకు పైభాగం ఎడమవైపున సంబోధన చేసినచో 1/2మార్కు<br>• లేఖ క్రింది భాగమున కుడి వైపున సంతకం చేసినచో1/2 మార్కు<br>• లేఖకు క్రింది భాగమున ఎడమవైపున చిరునామా వ్రాసినచో 1/2 మార్కు<br>సమస్య తీవ్రతను వివరిస్తూ పరిష్కార మార్గాలు సూచిస్తూ వ్రాసినచో 1 మార్కు<br>సందర్భోచితంగా జాతీయాలను వాడుతూ అక్షర దోషాలు లేకున్నచో 1 మార్కు<br>పైన తెలిపిన విధంగా అన్ని అంశాలను స్పృశించినచో పూర్తి మార్కులు ఇవ్వవచ్చును. | |
| | • మొదటి లేఖ దరిత్రీ దినోత్సవం గురించి మిత్రునికి వ్రాయునప్పుడు ఏప్రిల్ 22న ప్రపంచవ్యాప్తంగా ధరిత్రీ దినోత్సవం జరుపుకుంటారని, పర్యావరణ పరిరక్షణ ప్రధాన ఉద్దేశంగా జరుపుకునే పండుగగా చెప్పబడాలి. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవ మనుగడకే ప్రమాదమని తెలుపుతూ జవాబు రాయవలెను. | |
| | • రెండవ లేఖ మద్యపాన నిషేధం యొక్క ఆవశ్యకతను వివరిస్తూ పత్రికా సంపాదకునికి వ్రాయు క్రమంలో విద్యార్థి స్థలం, చిరునామా ఇవ్వని కారణంగా విద్యార్థికి తోచిన స్థలం చిరునామా వ్రాసినను, పేరు రాయకుండా క్రాస్ గుర్తులు(xxxx) పెట్టి విరామ చిహ్నాలు పాటించినచో ఫార్మట్ కు సంబంధించిన మార్కులు ఇవ్వవలెను.<br>మద్యపానం అనే చెడు అలవాటు సమాజాన్ని పక్కదారి పట్టిస్తున్నది. అని తెలుప వలెను.యువత పూర్తిగా దీనికి బానిసలై సంఘు వ్యతిరేక కార్యకలాపాలకు పూనుకుంటున్నారు అని అర్థం వచ్చేట్లు వ్రాయవలెను. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో మద్యపాన నిషేధం అమలు చేయవలెను. ప్రభుత్వాలు తమ ప్రధాన | |

| | | |
|---|---|---|
| | ఆదాయ వనరుగా చూడకూడదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సంపూర్ణ మద్యపాన నిషే దానికి పాటుపడగలరని ఆశిస్తున్నట్లు ముగించవలెను. | |
| **3.** | క్రింది వానిలో ఏదైనా ఒక అంశమును గురించి (200)రెండు వందల పదాలకు మించకుండా వ్యాసం వ్రాయండి | **1X6=6** |
| | • ఉపోద్ఘాతం,వ్యాసం ఎత్తుగడలో చూపిన ప్రతిభకు 1మార్కు<br>• విషయవిశ్లేషణలో భాగంగా విషయప్రాధాన్యత,పరిజ్ఞానం,నిశితపరిశీలన మీద దృష్టి పెడితే 3మార్కులు.<br>• అక్షరరమ్యత,ఆకర్షణీయపదజాలంతో జాతీయాలు,సామెతలు,సూక్తులు సందర్భానుకూలంగా ప్రయోగిస్తే 1మార్కు.<br>• ముగింపులోచక్కని ప్రతిభచూపిస్తూ ఒక నిర్ధిష్టమైన అవగాహనకు పాఠకుణ్ణి తెప్పిస్తే 1మార్కు. | |
| **i.** | <u>జాతీయ సమైక్యత ముఖ్య బిందువులు</u><br><u>ఉపోద్ఘాతం:-</u> జాతి అనగా ఒక నియమిత ప్రదేశంలో కొన్ని సరిహద్దుల మధ్య ఒకే రాజ్యాంగం క్రింద నివసించు ప్రజలను జాతి అందురు.మనదేశంలో భిన్న మతాలు,సంస్కృతులు,భాషలు,ప్రాంతాలు, విశ్వాసాలు ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించి కలిసిమెలిసి జీవించడాన్నే జాతీయ సమైక్యత అందురు.<br><br><u>విషయ విశ్లేషణ:-</u> జాతీయ సమైక్యతను భంగ పరుస్తున్న వేర్పాటువాద శక్తులు, మత ఘర్షణలు, భాషావివాదాలు రూపుమాపాలి. అన్నిభాషలను,ప్రాతాలను, మతాలను సమదృష్టి తో చూడడం ద్వారా అంతర్గత వివాదాలకు స్వస్తిచెప్పి సమైక్య భావాన్ని పెంపొందించ వచ్చును. దేశంలోని అన్నిప్రాంతాలవారు సోదర భావంతో మెలిగితే సరిహద్దు దేశాలవారు కయ్యానికి కాలుదువ్వరు అను అర్థం వచ్చునట్లు విషయం వివరించవలెను.<br><br><u>ముగింపు:-</u> విద్యార్థి దశనుండే సమైక్య భావనను పెంపొందించుటకు విజ్ఞాన యాత్రలు, జాతీయ సైనికశిక్షణ,జాతీయ సేవాపథకం,బాలభట సంఘాలలో పాల్గొనునట్లు విద్యార్థులను ప్రేరేపించవలెను. త్రిభాషా సూత్రాన్ని అన్ని రాష్ట్రాలవారు చిత్తశుద్ధితో అమలు పరచడంతోపాటు, దేశంలోని ప్రతిఒక్కరూ పరమత సహనాన్ని పాటిస్తే జాతీయ సమైక్యతను సాధించడమే కాకుండా మనదేశాన్ని అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దవచ్చును. | |
| **ii.** | <u>**కంప్యూటర్ విద్య- ఆవశ్యకత**</u><br><u>ఉపోద్ఘాతం:-</u> కంప్యూటర్ అనేది ఒక యంత్రం ఇది ఒక ఎలక్ట్రానిక్ డివైజ్ మనం ఏమి చెబితే అది చేస్తుంది దీనికి ఒక ప్రోగ్రాం రాయాలి. కంప్యూటర్ లో డేటాను మనం స్టోర్ చేయవచ్చును. అంతేకాక కంప్యూటర్ చాలా కచ్చితంగా త్వరగా ఫలితం ఇస్తుంది. దీనిని కనుగొన్న మహనీయుడు చార్లెస్ బాబేజ్. | |

| | | |
|---|---|---|
| | <u>**విషయ విశ్లేషణ:-**</u> కంప్యూటర్ గురించి మాట్లాడినప్పుడు తరచుగా హార్డ్వేర్ సాఫ్ట్వేర్ అని వింటూ ఉంటాం. ప్రారంభంలో కంప్యూటర్లు లెక్కలు కట్టే యంత్రంగా మాత్రమే రూపొందించబడింది ఈనాడు సూపర్ కంప్యూటర్ల నుండి సాధారణ కంప్యూటర్ల వరకు అనేక రకాల కంప్యూటర్లు వాడుకలోకి వచ్చాయి. కంప్యూటర్ లేకుండా ఈనాడు ఏ రంగంలోనూ ప్రగతిని ఊహించలేం. విద్య, వైద్య, శాస్త్ర, సాంకేతిక, పత్రిక, క్రీడా, రంగాల్లోనూ రైల్వే, బ్యాంకింగ్ రంగంలోనూ కంప్యూటర్ వినియోగం ఆవశ్యకమైంది.<br><br><u>**ముగింపు:-**</u> కంప్యూటర్లను ఉపయోగించి ప్రస్తుతం చాలా పరిశోధనలు జరుగుతున్నాయి.అణ్వస్త్ర ప్రయోగాలకు కూడా తోడ్పడుతున్నాయి. సామాన్య మానవునికి కూడా అత్యంత ఉపయోగకారిగా మలిస్తే తద్వారా అనేక లాభాలను పొందడం జరుగుతుంది. ఇదే కంప్యూటర్లను అసాంఘిక కార్యాలకు, అపరిమితంగా ఉపయోగించి కాలయాపన చేసేవారు కూడా ఉండవచ్చు. అతి సర్వత్ర వర్జ్యతే అంటారు ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని అయినా పరిమితులు తప్పకుండా వినియోగించుకున్నట్లయితే వ్యక్తిగత అభివృద్ధి, దేశాభివృద్ధి తథ్యం | |
| **iii.** | <u>**దేశ భాషలందు తెలుగు లెస్స:-**</u><br>**ఉపోద్ఘాతం:-** భాష అనేది మన భావాలను ఇతరులకు ప్రకటించడానికి తోడ్పడే సాధనం ప్రపంచంలోని అనేక భాషల్లో లిపి ఉన్న భాషలు, లిపి లేని భాషలు ఉన్నాయి లిపి ఉన్న నాగరిక భాషగా మన తెలుగు భాష పేరెన్నికగన్నది.<br><br>**విషయ విశ్లేషణ:-** తెలుగు భాషకు ఉన్న మాధుర్యము, గొప్పతనం ఇతర భాషలకు లేవని పాశ్చాయత్యులు సైతం అంగీకరించారు. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని ప్రశంసించారు. ఆంధ్రభోజుడుగా పిలవబడే శ్రీకృష్ణదేవరాయలు దేశభాషలందు తెలుగు లెస్స అని కీర్తించారు. తెలుగు సాహిత్య పోషణలో రాయల యుగం స్వర్ణ యుగముగా వెలుగొందినది. ఆంగ్లేయుడైన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ దొర తెలుగును ప్రేమించి, నేర్చుకొని సాహిత్య అభివృద్ధికి కృషి చేశారు. ఇంత గొప్ప తెలుగు భాష కొంతకాలం పాలకుల నిర్లక్ష్యానికి గురైంది. ఆంగ్ల భాష మోజులో పడి మన భాషను తక్కువ చేసేవారు కూడా లేకపోలేదు. ప్రభుత్వం తెలుగు అకాడమీ, తెలుగు విశ్వవిద్యాలయాలు లాంటి వాటిని స్థాపించి తెలుగు పరిమళాలు వికసించడానికి కృషి చేసింది.<br>**ముగింపు:-** అజంత భాష కావడం వల్ల రామదాసు, క్షేత్రయ్య, అన్నమయ్య, లాంటి వాగ్గేయకారులు కీర్తనలు పాడి శ్రోతలను ఉర్రూతలూగించారు. నన్నయ తిక్కన మొదలు నారాయణరెడ్డి దాశరథి వరకు ఎందరో అద్భుత గ్రంథాలు రాశారు. మన భాష రమణీయతను గుర్తించాలంటే వేమన పద్యాలు చాలు. తెలుగు భాష మనది కావడం తెలుగువారుగా మనం జన్మించడం పూర్వజన్మ సుకృతం. | |

| | | |
|---|---|---|
| iv. | <u>విద్యార్థులు సంఘ సేవ</u><br>**నిర్వచనం:-** విద్యార్థులు అంటే విద్యను అర్థించువారు. చదువు నేర్చుకొనుట ద్వారా తన లక్ష్యసాధనకు కృషిచేసి జీవితంలో స్థిరపడేవాడు విద్యార్థి. ఒక మనిషి మరొక మనిషి కి సహకరించడం మానవతాలక్షణం. మానవుడు కలిసి జీవించే క్రమంలో పరస్పరం సహకరించుకుంటూ ఇతరులకు మేలు చేసుకుంటూ జీవనయానం చేయడమే సంఘ సేవ అనిపించుకుంటుంది. విద్యార్థి దశ నుండే ఇది అలవడితే సమాజాభివృద్ధికి దేశాభివృద్ధికి కొరత ఉండదు.<br><br>**విషయ విశ్లేషణ:-** గురజాడ అప్పారావు గారు చెప్పినట్లు స్వంత లాభం కొంత మానుకు పొరుగువాడికి తోడుపడవోయ్ అన్న భావనను విద్యార్థి దశ నుండే నాటుకు పోవాలి. విద్యార్థులకు విద్యార్జనే ప్రథమ కర్తవ్యం అయినప్పటికీ తీరిక వేళలలో సమాజం గురించి ఆలోచించి తన చుట్టూ ఉన్న సమాజం కొరకు విద్యాదానం చేయడం, పచ్చదనం పరిశుభ్రతకు తోడ్పడుతూ, అవగాహన కల్పించడం, వృద్ధులకు దివ్యాంగులకు చేయూతనివ్వడం, ఆరోగ్య సూత్రాలను, కుటుంబ నియంత్రణ ఆవశ్యకతను, పౌష్టికాహార లోపాల వల్ల వచ్చే అనర్థాలను వివరించాలి. విద్యార్థులు జాతీయ సేవాపథకం, జాతీయ సైనిక శిక్షణ, బాలభట సంఘాలు అను అను పథకాలలో చేరి సంఘ సేవ కార్యక్రమాలను చేపట్టవచ్చును.<br><br>**ముగింపు:-** విద్యార్థులు సంఘ సేవ చేయడం ద్వారా ఆత్మసంతృప్తి, ఆత్మవిశ్వాసం మెండుగా ఏర్పడి కార్యదక్షతను పెంచుకుంటారు. విద్యార్థులకు వారికున్న సామాజిక స్పృహను దేశభక్తిని చాటుకునేందుకు ప్రభుత్వాలు పాఠశాలలు కళాశాల యాజమాన్యాలు అవకాశం కల్పించి ప్రోత్సహించాలి | |
| v. | నిరుద్యోగ సమస్య<br>**నిర్వచనము:-** ఉద్యోగము అనగా ప్రయత్నం ఏ పని లేకపోవడమే నిరుద్యోగం. ధన సంపాదన కోసం ప్రభుత్వం చెంత గాని, ప్రత్యేక సంస్థలలో గాని పనిచేయడమే ఉద్యోగం అలాంటి ఉద్యోగాలు రానప్పుడు నిరుద్యోగ సమస్య ఏర్పడుతుంది.<br>**విషయ విశ్లేషణ:-** ఆంగ్లేయుల పాలన వల్ల మన దేశం చాలా నష్టపోయి నిరుద్యోగ సమస్యకు కూడా దారితీసింది వృత్తి ధర్మాలు అడుగంటాయి. కులవృత్తికి సాటి రావు గువ్వల చెన్నా" అని చెప్పినట్లు చేతివృత్తులను, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించాలి. మన దేశ ప్రధాన వృత్తి వ్యవసాయం. వ్యవసాయానికి గిట్టుబాటు లభించాలి. పట్టణీకరణను నిలుపుచేయాలి. జనాభా సమస్యను అరికట్టాలి. విద్యావంతుల, ఉద్యోగాల నిష్పత్తిని పెంచడానికి కర్మాగారాల స్థాపన జరగాలి. వృత్తి | |

| | | |
|---|---|---|
| | విద్యలను సాంకేతిక విద్యలను ప్రోత్సహించాలి. ఉద్యోగం లేని వారికి నిరుద్యోగ భృతినివ్వాలి. బ్యాంకులు రుణాలు కలిపించి స్వయం ఉపాధి పథకాలను ప్రోత్సహించాలి.<br>**ముగింపు:-** ప్రతి పని గౌరవమైంది అనే భావనను ప్రజల్లో పెంపొందించాలి. ప్రభుత్వ ఉద్యోగాల కొరకే ప్రాకులాడే మనస్తత్వాన్ని తొలగించాలి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి నిశ్చిత చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేయడం ద్వారా, వృత్తి విద్యలు కుటీర పరిశ్రమలను ప్రభుత్వాలు ప్రజలు ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్య నుండి కొంతవరకు విముక్తి పొందవచ్చును. | |
| | | |
| | భాగం-సి | |
| **4.** | సంధులకు చెందిన కింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించి రాయాలి. | **4x1=4** |
| **i.** | కర్మధారయములందు తత్స మములకు ఆలు శబ్దము పరమగునపుడు అత్వమును కుత్వంబును రుగాగమమును అగును" సూత్రానికి ఉదాహరణ ను గుర్తించండి.<br>a) విద్యావంతురాలు | |
| **ii.** | త్రికములు " అనగా?<br>c) ఆ, ఈ, ఏ | |
| **iii.** | సంధి అనగా<br>b) పూర్వపరస్వరములకు పరస్వరము రావడం | |
| **iv.** | కర్మధారయంబులందుత్తున కచ్చు పరంబగునప్పుడు టుగాగమంబగు " సూత్రానికి ఉదాహరణను గుర్తించండి.<br>b) నిగ్గుటద్దము | |
| **v.** | తెనుగుల మీది సాంస్కృతిక పరుషములకు " గ స డ ద వ లు రావు" - దీనికి ఉదాహరణను గుర్తించండి.<br>c) వాడు కంసారి. | |
| | | |
| **5.** | ఛందస్సుకు చెందిన క్రింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయాలి<br>" స్నానంబుల్ నదులందు జేయుట గజ స్నానంబు చందంబగన్ " | **4x1=4** |
| **i.** | పై పద్యపాదములో ఉన్న గణాలు<br>c) మ స జ స త త గ | |
| **ii.** | పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందినది.<br>b) శార్దూలం | |
| **iii.** | పై పద్యపాదంలో ఎన్నో అక్షరానికి యతిమైత్రి చెల్లుతుంది<br>c) 13 | |

| | | |
|---|---|---|
| iv. | పై పద్యపాదంలో ఎన్ని అక్షరాలు ఉన్నాయి?<br>a) 19 | |
| v. | న జ భ జ జ జ ర - అనే గణాలు ఏ వృత్త పద్యంలో వరుసగా వస్తాయి?<br>c) చంపకమాల | |
| | | |
| 6. | సమాసాలకు చెందిన కింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. | 4x1=4 |
| i. | ఉభయపదార్థ ప్రధానమైనది ఏ సమాసం?<br>c) ద్వంద్వ సమాసం | |
| ii. | కింది  వానిలో ద్విగు సమాసానికి ఉదాహరణ ఏది?<br>b) సప్తాహాలు | |
| iii. | అవధారణ పూర్వపద కర్మధారయ సమాసం అనగా<br>a) రూపక సమాసం | |
| iv. | అన్య  పదార్థ ప్రధానమైన సమాసమేది?<br>b) బహువ్రీహి సమాసం | |
| v. | అన్యచిత్త - ఏ సమాసమో గుర్తించండి.<br>b) బహువ్రీహి సమాసం | |
| | | |
| 7. | అలంకారాలకు చెందిన కింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. | 4x1=4 |
| i. | తెలుగు దాతల దానజలవేణిలో గిరులెత్తిప్పలై పర్వులెట్టిన దినంబు కలదు - ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.<br>b) అతిశయోక్తి అలంకారం | |
| ii. | ఉపమాలంకార లక్షణం ఏది?<br>b) ఉపమేయాన్ని ఉపమానంతో పోల్చడం | |
| iii. | రామలక్ష్మణులు సీతా ఊర్మిళలను పెండ్లాడిరి - ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.<br>a) యధాసంఖ్యాలంకారం | |
| iv. | మేఘన పదివతరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించింది. కష్టపడితే సాధ్యము కానిది లేదు కదా! - ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.<br>c) అర్థాంతరన్యాసాలంకారం | |
| v. | ఉపమావాచకం అనగా<br>d) ఉపమేయ ఉపమానాలకు పోలిక తెలిపే పదం. | |
| | | |
| 8. | కింది వానిలో నాలుగు జాతీయాలకు సరైన జవాబులను గుర్తించి రాయాలి. | 4x1=4 |
| i. | భగీరథ ప్రయత్నం | |

| | | |
|---|---|---|
| | b) తీవ్రమైన ప్రయత్నం | |
| **ii.** | చెవికోసుకొను<br>c) శ్రద్ధగా వినడం | |
| **iii.** | ¡తిరుగులేని ఆదేశం అనే అర్థంలో వాడే జాతీయాన్ని గుర్తించండి.<br>d) సుగ్రీవాజ్ఞ | |
| **iv.** | ఆలవాలము<br>a) నిలయం | |
| **v.** | అగస్త్యభ్రాత<br>c) పేరులేనివాడు. | |
| **9.** | కింది వానిలో రెండు సామెతలకు సరైన జవాబులను గుర్తించి రాయాలి. | **2x1=2** |
| **i.** | పిండి కొలది రొట్టె<br>b) శ్రమకొలది ఫలితం | |
| **ii.** | గోరుచుట్టుపై రోకటి పోటు<br>a) దెబ్బ మీద దెబ్బ | |
| **iii.** | కొరివితో తల గోక్కోవడం<br>a) కష్టాలు కోరి తెచ్చుకోవడం. | |
| **10.** | రెండు పదాలకు సరైన పర్యాయపదాలను గుర్తించి రాయాలి. | **2x1=2** |
| **i.** | వివరము<br>b) బిలం , కలుగు | |
| **ii.** | పయోనిధి<br>c) కడలి, సాగరం | |
| **iii.** | రుగ్మత<br>a) రోగం, జబ్బు. | |
| | గమనికః- పర్యాయ పదాలలో 10వ ప్రశ్నలోని రెండవదానికి వయోనిధికి బదులుగా పయోనిధి అని పరిగణించవలెను. | |
| | | |
| | <u>భాగం-డి (Section -D)</u> | |
| **11.** | క్రింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి<br>ప్రశ్నకు తగిన జవాబును వ్రాసినచో పూర్తి మార్కులు ఇవ్వవచ్చును | **1x4=4** |
| **i.** | పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు " దీన్ని సమర్థిస్తూ సమాధానం రాయండి.<br>జవాబుః<br>* నగర జీవితంతో పోలిస్తే పల్లెటూళ్ళలో జీవితం ప్రశాంతంగా ఉంటుంది. | |

| | | | |
|---|---|---|---|
| | * పైర గాలులతో పిల్ల కాలువలతో భూలోక నందన వనంలా భాసించే పల్లెటూళ్ళు ప్రకృతి రమణీయతకు, సుఖ సంతోషాలకు పుట్టిళ్ళు.<br>* పాడి పంటలతో కళకళలాడే పల్లెలు పచ్చని పొలాలతో అలరారుతూ ఉంటాయి.<br>* కాలుష్యం లేని వాతావరణం చక్కని గాలి, వెలుతురు, ప్రశాంత జీవనం పల్లెవాసుల సొంతం.<br>* " అందమె ఆనందం, ఆనందమె జీవిత మకరందం " అని ఒక కవి చెప్పినట్లు పల్లెల్లో ప్రకృతి సౌందర్యం పరమ రమణీయంగా ఉంటుంది.<br>* ప్రకృతి ఒడిలో సహజ సుందర దృశ్యాల నడుమ పల్లె జీవితం ప్రశాంతంగా ఉంటుంది.<br>* స్వచ్ఛమైన గాలులు, రంగురంగుల దృశ్య చిత్రాలు ఆకలి దప్పులను మరిపిస్తాయి.<br>* పై ముఖ్యంశాలను అక్షర దోషాలు లేకుండా వ్రాస్తే పూర్తి మార్కులు ఇవ్వవచ్చును. | | |
| **ii.** | కథానికలోని వృద్ధుని పాత్ర స్వభావాన్ని, గొప్పదనాన్ని సొంతమాటల్లో రాయండి.<br>* పులికంటి కృష్ణారెడ్డి గారు రచించిన గోరంత దీపాలు కథానికలో వృద్ధుడు మానవత్వం మూర్తీభవించిన మనిషి, అనాధ పిల్లలను చేరదీసి వారికి చదువు చెప్పించిన వ్యక్తి.<br>* అనాధల పట్ల సానుభూతి చూపితే చాలదు అని ముప్పయి సంవత్సరాల క్రితం ఒక చిన్న గుడిసెలో బుడ్డి దీపం వెలుగులో ఒక అనాధతో ప్రారంభించాడు.<br>* కొడిగట్టిన దీపాల్లాంటి అనాధ బ్రతుకుల్లో కాసింత సానుభూతిని, ఓపికను రంగరించి చమురుపోసి గోరంత దీపాలను కొండంత వెలుగునిచ్చేలా చేశాడు.<br>* తాను స్థాపించిన విద్యానగరంలోని విద్యార్థులకు ఆత్మబంధువయ్యాడు.<br>* 'నాలో తప్పులుంటే వారి మాటలు నాకు తగులుతాయి, లేకపోతే గాలిలో కలిసిపోతాయి అనే మనస్తత్వం కలవాడు '.<br>* అవగాహనా శక్తి లేకుండా ధ్యేయాన్ని వదిలిపెడితే అది పిచ్చితనం, కాకుంటే చేతకానితనం, అంటూ నవ్వేసే మనస్తత్వం గలవాడు. గొప్ప ఆదర్శమూర్తి ఆ వృద్ధుడు. | | |
| **iii.** | మహోన్నతులైన స్త్రీల విశేషాలు సేకరిస్తున్న సందర్భంలో సంపాదకులు పొందిన అనుభూతులు ఏవి?<br>* అనేక రంగాలలో పనిచేసిన కొన్ని వందల మంది స్త్రీలను చూసినపుడు అనుభూతిని పొందారు.<br>* వారితో ఇంటర్వ్యూలు చేస్తూ, వారి జీవిత విశేషాలు, వారు నిర్వహించిన ఉద్యమాలు, సాధించిన విజయాలు రచయితలకు ఎంతో అనుభూతిని కలిగించింది.<br>* స్త్రీల చైతన్యం, వారి వేగం, వారి జీవన విధానం, చూసి అనుభూతిని కలిగించింది.<br>* మంచి సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక వారసత్వం మనకుందని పొంగిపోయారు.<br>* స్త్రీలందరూ ఈ చరిత్రను నిర్మించేందుకు ఎంత మూల్యం చెల్లించారో తలుచుకుంటే మా గుండెలు బరువెక్కాయి అని అనుకున్నారు. | | |
| **12.** | క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. | | **2x3=6** |

| | | |
|---|---|---|
| | కవిపరిచయం:- పాఠంపేరు,రచయితపేరు 1 మార్కు<br><br>సందర్భం:- ఎవరు ఎవరితో ఏసందర్భంలో చెప్పారో తెలిపినచో 1మార్కు<br><br>భావం:- వాక్యంలోని పదాలకు అర్థాలు తెలుపుతూ వివరిస్తే 1 మార్కు. | |
| **i.** | సత్సంగతికంటె లోకమందు మేలేదియు లేదు.<br><br>కవిపరిచయం ;- ఈవాక్యము చిన్నయసూరి రచించిన నీతిచంద్రిక నుండి తీసుకోబడిన ధన్యుడు అను పాఠంలోనిది.<br><br>సందర్భం ;- చూడాకర్ణుడు వీణాకర్ణునితో చెప్పిన మాటలు విని హిరణ్యకుడు అనే ఎలుక తన మిత్రులతో అంటున్న సందర్భంలోనిది.<br><br>భావం;-మంచి మిత్రులతో స్నేహం కంటే ఈలోకంలో మంచిది ఏదీ ఉండదు అని భావం | |
| **ii.** | కిరసనాయిలు పొగ కళ్ళలో పదుతోంది.కళ్ళు జబ్బు చేస్తాయి.<br><br>కవిపరిచయం ;- ఈవాక్యం బోయిభీమన్నగారు రచించిన జానపదుని జాబు అను లేఖలసంపుటి నుండి తీసుకోబడిన జానపదుని జాబు అను పాఠంలోనిది.<br><br>సందర్భం;- రచయిత స్నేహితునికి లేఖవ్రాస్తూ, లేఖ వ్రాయడం ఆలస్యం కావడానికి గల కారణాలను వర్ణిస్తున్న సందర్భంలోనిది.<br><br>భావం;- రచయిత చీకటిపడినతరువాత దీపపు వెలుగులో తన మిత్రునికి లేఖవ్రాస్తున్నప్పుడు తనతల్లి, దీపపు పొగ కళ్ళకు సోకి కళ్ళకు హాని కలుగుతుందని,త్వరగా పడుకోమని చెప్పిందని భావం. | |
| **iii.** | శాల్యూట్లన్నీ హీరోలకే హీరోయిన్లు ఆతరువాతే..... ఇది నమన సమాజం విధానం<br><br>కవిపరిచయం ;- ఈ వాక్యం ఓల్గా,వసంతకన్నబిరాన్,కల్పనకన్నబిరాన్ సమ్పాదకత్వంలో వెలువడిన మహిళావరణం అనే పుస్తకంలోని ముందుమాట నుండి తీసుకోబడిన మాప్రయత్నం అను పాఠంలోనిది.<br><br>సందర్భం;- సమాజ విధానాన్ని మార్చడం తేలిక కాదనియు, చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు తగిన స్థానం లభించలేదని సషావుకారి జానకి సంపాదకులకు వివరిస్తున్న సందర్భంలోనిది.<br><br>భావం;- సినిమా విజయమైన సందర్భంలో కూడా గౌరవం కథానాయకులకే లభిస్తుంది కానీ, కథానాయికలకు ఆతరువాతి స్థానమే లభిస్తుందని భావం. | |
| **iv.** | ఆయన మాట్లాడుతాడు అవి మాటలు కావు జీవితానుభవం నుండి వెలువడిన అక్షర సత్యాలు. | |

| | | |
|---|---|---|
| | కవిపరిచయం ;- ఈవాక్యం పులికంటి కృష్ణారెడ్డి రచించిన కథావాహిని నుండి తీసుకోబడిన గోరంత దీపాలు అను పాఠంలోనిది.<br><br>సందర్భం :- రచయిత వృద్ధుని ఆశ్రమమైన విద్యానగరాన్ని వర్ణిస్తూ వృద్ధుని స్వభావాన్ని వర్ణిస్తున్న సందర్భంలోనిది.<br><br>భావం:- రచయితకు వృద్ధుని చూస్తే చేతులెత్తి నమస్కరించాలనిపిస్తుంది.వృద్ధుడు మాట్లాడేవి కేవలం మాటలు మాత్రమే కాదు. ఆయన జీవితంలో జరిగిన సంఘటనలనుండి వచ్చిన పచ్చినిజాలు అని భావం.<br>గమనిక:- రచయితపరిచయంలో పాఠంపేరు,రచయితపేరు వ్రాసినను పూర్తి మార్కు ఇవ్వవచ్చును. | |
| **13.** | క్రింది పద్యాలలో ఒకదానికి అన్వయక్రమంలో ప్రతిపదార్థం రాయండి | **1x6=6** |
| | 1. అన్వయక్రమంలో పదాలను సంధిజరిగినచోట సరిగా విడదీస్తూ రాస్తే ఒకమార్కు<br><br>2. ప్రతిపదముయొక్క అర్థం రాస్తూ అవసరమైనచోట విభక్తిప్రత్యయాలను జోడిస్తే 5 మార్కులు | |
| **i.** | అనల జ్యోతుల..... దుశ్చారిత్రముల్ సాగునే.<br><br>ప్రతిపదార్థం:-<br><br>ఓ జననీ = ఓతల్లీ!<br><br>అనల =అగ్ని యొక్క<br><br>జ్యోతులన్. =జ్వాలల వంటి<br><br>ఈపతివ్రతలన్=ఈపుణ్యస్త్రీలను<br><br>పాప. =దుష్టమైన, నీచమైన<br><br>ఆచారులు+ఐ=నడవడికలవారై<br><br>డాయు =సమీపించునట్టి<br><br>భూజనులు=భూమి యందలి ప్రజలు<br><br>ఎల్లన్ =అందరూ | |

| | | |
|---|---|---|
| | నిజసంపదల్=తమ ఐశ్వర్యమును<br>తొఱగి =విడిచి<br>అస్తద్వస్తులు+ఐ =సర్వ నాశనమై<br>పోరు+ఎ=పోవుదురు కదా!<br>విత్తనము + ఏ = వంశమే<br>నిల్చున్ +ఎ= నిలిస్తుందా<br>మున్ను =పూర్వము<br>పులస్త్య బ్రహ్మ సంతానము=పులస్త్య బ్రహ్మ సంతతి అయినరావణాసురుని గురించి<br>ఎరుంగము+ఎ =తెలిసి కొనలేదా? (తెలుసుకున్నాము కదా!)<br>హైందవ భూమిన్= భారత భూమి యందు<br>దుః+చారిత్రముల్=చెడు నడవడికలు<br>సాగున్+ఏ=జరుగునా?(జరుగవని భావం) | |
| **ii.** | తన దేశంబు ------------- భక్త చింతామణీ<br>భక్త చింతామణీ = భక్తులకు కోరికలను తీర్చు మణి వంటి వాడా!<br>దేవా = ఓ పరమాత్మా<br>తానున్ = తాను<br>తన = తన యొక్క<br>దేహ + ఆత్మలన్ = శరీరమును, మనస్సును<br>సదా = ఎల్లప్పుడు<br>ఏ + తెఱంగున = ఏ విధముగనో<br>అట్లు = ఆ రీతిగా, అదే విధముగా<br>తన దేశంబులన్ = తన చోటును, స్వదేశమును<br>స్వభాషన్ = తన భాషను( మాతృభాషను )<br>నైజమతమున్ = స్వమతమును, స్వజాతిని | |

| | | |
|---|---|---|
| | అస్మత్ = మన యొక్క<br>సత్ + ఆచారముల్ = మంచి సంప్రదాయములను<br>ప్రేమించి = అభిమానించి<br>తత్ = వాటి యొక్క<br>ఘనతా = గొప్పతనము యొక్క<br>అవాప్తికిన్ = ప్రాప్తికి, పొందుటకు<br>సాధనంబులు + అగు = ఉపకరణములైన<br>సత్ + కార్యమ్ములన్ = మంచి పనులు<br>చేయన్ + కా = చేయుటకు<br>అనువు + ఔ = తగినదైనా<br>బుద్ధి = మనస్సును, ఆలోచనమును, తెలివిని<br>ప్రజకున్ = జనులకు<br>ఒసంగుము + ఈ = ఇమ్మా!, కలుగజేయుమా! | |
| **14.** | క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.<br><br>కవిపరిచయం:- పాఠంపేరు,రచయితపేరు 1 మార్కు<br><br>సందర్భం:- ఎవరు ఎవరితో ఏసందర్భంలో చెప్పారో తెలిపినచో 1మార్కు<br>భావం:- వాక్యంలోని పదాలకు అర్థాలు తెలుపుతూ వివరిస్తే 1 మార్కు. | **2x3=6** |
| **i.** | పవనాశన కోటి నాశపరచి గమించెన్ .<br><br>కవిపరిచయం ;- ఈపద్యపాదం అయ్యలరాజు రామభద్రుడు రచించిన రామాభ్యదయం నుండి తీసుకోబడిన సముద్రలంఘనం అను పాఠంలోనిది.<br><br>సందర్భం ;- సీతను వెదకుటకు బయలుదేరిన హనుమ పిక్కలనుండి వచ్చిన గాలి వేగాన్ని కవి వర్ణించిన సందర్భంలోనిది.<br><br>భావం;- ఆంజనేయుని పిక్కలనుండి పుట్టిన గాలి, వాయువును ఆహారంగా తీసుకునే పాములకు ఆశను కలిగించి వెళ్ళింది అని భావం. | |
| **ii.** | మానవచరిత్రలో అన్నీ అసాధారణ పర్వదినాలే.<br><br>కవిపరిచయం ;- ఈపద్యపాదం విద్వాన్ విశ్వం రచించిన మాణిక్యవీణ అను పాఠంలోనిది. | |

| | | |
|---|---|---|
| | సందర్భం;- మానవుడు అరుపులనుండి మాటలు నేర్చినరోజు,పాటలు వ్రాసిన రోజు,పంటలు పండించినరోజు ఎలాంటివో కవి వర్ణిస్తున్న సందర్భంలోనిది.<br><br>భావం;-మానవ జీవన పరిణామాచరిత్రలో నిలిచిన అసాధారణ సంఘటనలు,గడిచిన ప్రతిదినము శుభదినమేనని భావం. | |
| **iii.** | ద్వా: కవాటంబు దెరవదు వనిత యొకతె.<br><br>కవిపరిచయం ;- ఈపద్యపాదం శ్రీనాథుడు రచించిన కాశీఖండం నుండి తీసుకోబడిన భిక్ష అను పాఠంలోనిది.<br><br>సందర్భం;- వేదవ్యాసుడు కాశీ నగరంలో తన శిష్యులతో కలసి భిక్షాటన చేసేవాడు. ఒకరోజు భిక్షాటన సందర్భంగా వ్యాసునికి జరిగిన అనుభవాన్ని కవి వర్ణిస్తున్న సందర్భంలోనిది.<br><br>భావం;-వ్యాసుడు కాశీలో భిక్షాటన గావించు సమయంలో స్త్రీలు ఏదో ఒక కారణంచెప్పి భిక్ష వేయలేదు.ఒక స్త్రీ తన ఇంటితలుపులు కూడా తెరవలేదని భావం. | |
| **iv.** | వనితా రత్నంబు లీభవ్య హైందవ భూజంగమ పుణ్యదేవతలు.<br><br>కవిపరిచయం ;- ఈపద్యపాదం గడియారం వేంకట శేషశాస్త్రిగారు రచించిన శ్రీ శివభారతం నుండి తీసుకోబడిన మాతృభావన అను పాఠంలోనిది.<br><br>సందర్భం :- సోందేవుడు కల్యాణిదుర్గాన్ని జయించి యవనదేశపు స్త్రీని బంధీగా తీసుకొచ్చినప్పుడు శివాజీ సోందేవుని మందలించి,యవనదేశపు స్త్రీతో పలికిన సందర్భంలోనిది.<br><br>భావం:- స్రీలు శుభ ప్రదమైన ఈభారత భూమిమీద తిరిగేటువంటి పుణ్యదేవతలు అని శివాజీ అన్నాడని భావం.<br><br><u>గమనిక</u>:-1.కవిపరిచయంలో పాఠంపేరు,కవిపేరు వ్రాసినను పూర్తి మార్కు ఇవ్వవచ్చును.<br>2. 'ద్వా: కవాటంబు దెరవదు వనిత యొకతె' అను సందర్భానికి ప్రశ్న సంఖ్య రెండు అని వ్రాసినను,మూడు అనివ్రాసినను సరియైనదిగా పరిగణించగలరు. | |
| **15.** | క్రింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. | **1x4=4** |
| | ప్రశ్నకు తగిన జవాబును వ్రాసినచో పూర్తి మార్కులు ఇవ్వవచ్చును | |
| **i.** | మాతృభావన పాఠం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.<br>* డాక్టర్ గడియారం వేంకట శేష శాస్త్రి రచించిన మాతృభావన పాఠంలో శివాజీ వ్యక్తిత్వాన్ని అద్భుతంగా చిత్రీకరించారు. | |

| | | | |
|---|---|---|---|
| | * శివాజీ హిందూ మతం పట్ల, మన దేశ సంప్రదాయాల పట్ల గౌరవం ఎక్కువ. ఇతర మతాల వారిని, వారి ఆచారాలను, సంప్రదాయాలను గౌరవించేవాడు.<br>* సైనికులకు ఆజ్ఞలను జారీ చేసి, సక్రమంగా నిర్వహించేటట్లు చూసేవాడు.<br>* స్త్రీల విషయములో శివాజీ ప్రత్యేక శ్రద్ధ వహించి, పరస్త్రీలను కన్నతల్లిగా భావించేవాడు.<br>* ఒకసారి సోన్ దేవుడు పుణ్య స్త్రీని బీజాపురం నుండి బందీగా పట్టి తెచ్చినందుకు ఆయనపై కోపాన్ని ప్రదర్శించాడు. తప్పును క్షమించమని ప్రార్థించగా, శాంత స్వభావముతో క్షమించాడు.<br>* అనసూయ,సావిత్రి, సీత, సుమతి మొదలైన వారు పతివ్రతలనీ, భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టిన కల్పలతలని కొనియాడారు. | |
| **ii.** | భిక్ష పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.<br>* విద్యా గురుడైన వ్యాస మహర్షి శిష్యులతో పాటు మండుటెండలో కాశీనగరంలోని బ్రాహ్మణ వీధిలో బిక్ష కోసం ఇల్లిల్లూ తిరిగాడు. కానీ ఎవరూ భిక్ష పెట్టలేదు.<br>* రెండు రోజులు జరిగేసరికి, బాధపడి కోపంతో భిక్షా పాత్రను ముక్కలు ముక్కలయ్యేటట్లు నట్ట నడివీధిలో విసిరికొట్టి , కాశీని శపించబోయాడు వ్యాసుడు.<br>* ఆ సమయంలో పార్వతిదేవి సామాన్య స్త్రీ వేషంలో వచ్చి గొంతుదాక తినడానికి భిక్ష దొరకలేదని చిందులు వేస్తున్నావు కదా! ఇది నీకు మంచిదా? నిజంగా నీవు శాంత స్వభావుడువా? " ఉన్న ఊరు కన్న తల్లితో సమానం " అనే నీతి నీకు తెలియదా! నీవింత కోపం చూపించడం తగునా? అని శివుని అర్ధాంగి అయిన లక్ష్మి మందలించింది.<br>* విశ్వనాధుని దయవలన ఎంత మంది అతిధులు వచ్చినా కామధేనువు వలె కోరిన పదార్థాలన్నీ ఏర్పాటు చేయగలను. నీ శిష్యులను తీసుకొని వెంటనే రమ్మన్నది ఆ ఇల్లాలు.<br>* వేదవ్యాసుడు శిష్యులను తీసుకొని గంగా నదిలో స్నానమాచరనాదులు పూర్తి గావించి, భోజనశాలలో కూర్చొనగా, వడ్డన సాగించింది పార్వతీ దేవి. | |
| **iii.** | మాణిక్య వీణ కవితా సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.<br>* విద్వాన్ విశ్వం రచించిన మాణిక్య వీణ అనే పాఠంలో మానవ పరిణామంలోని సౌందర్యాన్ని, కృషిని, సాధన సంపత్తిని, తాత్వికతను కవి ఈ వచన కవితా ఖండికలో ఎంతో హృద్యంగా వర్ణించారు.<br>* మంత్రాలతో చింతకాయలు రాలవని, సామాజిక సమస్యలు వాస్తవిక దృష్టిని, నిబద్ధత, అంకితభావంతో కూడిన కార్యాచరణతో మాత్రమే పరిష్కారం అవుతాయి.<br>* మనిషి తన మేధస్సుతో అంతరిక్షంలో ప్రయాణించినా, కడుపులో రాచపుండులా సామాజిక అసమానతలు రోజురోజుకీ పెరుగుతూ ఉంటే , అసమానతలు తొలగించకుండా విజ్ఞాన శాస్త్రం ఎంత అభివృద్ధి చెందినా ఏ ప్రయోజనం ఉండదు. | |

| | | |
|---|---|---|
| | * తాను కన్ను తెరవగానే తన చుట్టూ ఉన్న ప్రకృతి అందాలకు పరవశించిన మనిషి, కళలను తన జీవితంలో ఒక భాగం చేసుకున్నాడు.<br>* చక్రం కనుగొన్న రోజు, లిపిని కనుగొన్న రోజు చాలా గొప్పదని, ఈ ఆవిష్కరణల కారణంగానే మనిషి రాతియుగపు చీకటి నుండి నవీన విజ్ఞానం అనే వెలుతురులోకి ప్రవేశించాడని కవి భావన.<br>* మనిషి కాలగర్భంలో కలిసిన అతని మేధస్సులో నుండి ఆవిష్కృతమైన కళ, కవిత్వం, విజ్ఞానం సకల మానవాళికి దిశా నిర్దేశం చేస్తాయి. | |
| **16.** | ఈక్రింది ప్రశ్నలలో రెండు ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. | **2x5=10** |
| | ప్రశ్నకు తగిన జవాబును వ్రాసినచో పూర్తి మార్కులు ఇవ్వవచ్చును. | |
| **i.** | సీతన్వేషణ వృత్తాంతాన్ని వివరించండి?<br>* మారీచున్ని చంపి శ్రీరాముడు తిరిగి వస్తూ ఉండగా లక్ష్మణుడు కనిపించాడు. వారిరువురూ ఆశ్రమానికి వెళ్లి సీతను చూడగా సీత జాడ కనిపించలేదు.<br>* వారికి జటాయువు కనిపించి, రావణుడే సీతను అపహరించాడని చెప్పాడు.<br>* సుగ్రీవునికి రామునికి మైత్రి కుదిరింది, రాముడు వాలిని సంహరించాడు.<br>* సుగ్రీవుడు సీతన్వేషణకై వానరవీరులను అన్ని దిక్కులకు పంపాడు.<br>* జటాయువు సోదరుడు సంపాతి. అతడు తన దివ్య దృష్టితో లంకను గురించి వానర వీరులకు చెప్పాడు.<br>* లంకకు వెళ్లాలంటే సముద్రాన్ని దాటాలి. దానికి హనుమంతుడు ఒక్కడే సమర్థుడు.<br>* జాంబవంతుడు హనుమంతునికి అతని శక్తి యుక్తులను గురించి తెలిపాడు.<br>* లంకలో ప్రవేశించిన హనుమంతుడు రావణుని శక్తి సామర్థ్యాలు తెలుసుకుందామని, అశోక వనాన్ని ధ్వంసం చేశాడు.<br>* రావణుడు 80 వేల మంది రాక్షసులను, ఇంద్రజిత్తును పంపాడు.<br>* రావణుడు హనుమంతుని తోకకు నిప్పంటించి లంకలో తిప్పమన్నాడు.<br>* హనుమంతుడు ఆకాశంలోకి ఎగిరి, విభీషణుని భవనం తప్పించి మిగిలిన లంకంతా తగులు బెట్టాడు .<br>* లంకలో హనుమంతుడు సీతమ్మను చూసి రామదూతనని చెప్పి, శ్రీరాముడి ముద్రికను చూపించాడు.<br>* రాముడికి నమస్కరించి చూశాను సీతమ్మను అని చెప్పి, సీత ఇచ్చిన చూడామణిని రామునికి ఇచ్చి, సీతన్వేషణ వృత్తాంతాన్ని రామునికి చెప్పాడు. | |
| **ii.** | వాలి,సుగ్రీవుల విరోధం గురించి రాయండి?<br>1. సుగ్రీవుడుఅన్న వాలి మహా బలశాలి.<br>2. తండ్రి చనిపోవడంతో పెద్ద కుమారుడైన వాలి కిష్కిందకు రాజైనాడు. | |

| | | |
|---|---|---|
| | 3. ఒకనాటి అర్ధరాత్రి మాయావి అనే రాక్షసుడు వాలిని యుద్ధానికి రమ్మన్నాడు<br>4. వాలి మాయావి ఒక పెద్ద గుహలోకి వెళ్ళి పోరాడు కుంటున్నారు. గుహ బిలం దగ్గర సుగ్రీవుడు ఎదురు చూస్తున్నాడు.<br>5. సంవత్సరం తరువాత గుహ నుండి రక్తం బయటకు రావడంతో అన్న చనిపోయాడు అనుకుని, సుగ్రీవుడు బండతో బిలాన్ని మూసేసి కిష్కిందకు వచ్చాడు<br>6.వాలి చనిపోయాడు అనుకున్న మిత్రులందరూ సుగ్రీవుని కిష్కిందకు రాజును చేశారు.<br>7. తిరిగి వచ్చినవాలి సుగ్రీవుని మీద కోపంతో అతడిని రాజ్యం నుండి వెళ్లగొట్టి , అతని భార్య రుమను అపహరించాడు.<br>8.అప్పటినుండి వాలి సుగ్రీవుని చంపడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాడు. | |
| **iii.** | రామరావణ యుద్ధాన్ని వివరించండి?<br>1. శ్రీరాముడు యుద్ధ నీతిని అనుసరించి సైన్యాన్ని విభజించే ఎవరి బాధ్యతలను వారికి అప్పగించాడు.<br>2. లంకానగరాన్ని నాలుగు వైపుల నుండి రాముడు ముట్టడించాడు.<br>3. ఆంజనేయుని చేతిలో జంబుమాలి మరణించాడు.<br>దీనితో రావణుడు కపట యుద్ధానికి దిగాడు.<br>4. రావణుడు వానర సైన్య మీద బాణాల వర్షం కురిపిస్తున్నాడు. ఆ దెబ్బకు సుగ్రీవుడు మూర్ఛపోయాడు.<br>5. రాముడు ఇంద్రాస్త్రంతో కుంభకర్ణుని తలను ఖండించా డు.<br>6. రావణుని కుమారులైనఅతి కాయుడు, ఇంద్రజిత్తు లక్ష్మణుని చేతిలో  మరణించారు.<br>7. రావణుడు లక్ష్మణుని మీదకు శక్తి అనే ఆయుధాన్ని ప్రయోగించాడు.<br>8. హనుమంతుడు తెచ్చిన   ఓషధుల కారణంగా లక్ష్మణుడు లేచి కూర్చున్నాడు.<br>9. మాతలిసూచించడంతో శ్రీరాముడు రావణుని మీదకు బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించి సంహరించాడు. | |
| **iv.** | రామాయణ ప్రాశస్త్యమును గురించి రాయండి?<br>1. మానవ జీవితాన్ని సంస్కరించగల మహాకావ్యం రామాయణం.<br>2. అమ్మానాన్నల అనుబంధం, భార్యాభర్తల సంబంధం, గురుభక్తి , శిష్యానురక్తి , స్నేహఫలం ,ధర్మబలంతో      ఎదగడం, వివేకంతో ఎదగడం, జీవ కారుణ్య భావన, ప్రకృతి లాలన ఇలా జీవిత పార్శ్వాలను ఎన్నింటినో పట్టి చూపిస్తుంది రామాయణం.<br>3. రామాయణం చదవడం అంటే జీవితాన్ని చదవడమే.<br>4. రామాయణం పారాయణ గ్రంథం మాత్రమే కాదు ఆచరణ ప్రధాన గ్రంథం.<br>5. ఉత్తమ ధర్మాలను ఆచరిస్తే మనిషి మనీషిగా ఎలా ఎదగగలడో నేర్పుతుంది. | |

| | | |
|---|---|---|
| | 6. రామో విగ్రహవాన్ ధర్మః సత్య ధర్మ పరాక్రమః అన్న మహితోక్తిని మారీచుని నోటి నుండి వాల్మీకి పలికించాడు.<br>7. రామాయణం వంటి ఆదర్శ కావ్యం నభూతో నభవిష్యతి! మనిషి ఉన్నంతకాలం రామాయణం ఉంటుంది.<br>8. రామాయణం, పౌలస్త్యవధ, సీతాయాశ్చరితం మహత్ అనే మూడు పేర్లు దీనికున్నాయి.<br>9. ఆరుకాండలతో 24 వేల శ్లోకాలతో సంస్కృత భాషలో సాగిన రచన ఇది.<br>10. సమున్నత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ముందు తరాలవారికి స్ఫూర్తికోసం చేసిన రచన | |